ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 20.12.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ నిరవధికంగా వాయిదా పడగా, రాజ్యసభ ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు సికింద్రాబాద్ లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్ మెంట్ CDM కు ప్రెసిడెంట్ కలర్స్ ను ప్రదానం చేశారు.

3. సశస్త్ర సీమా బల్ - SSB వ్యవస్థాపక దినోత్సవం ఈరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా అమరవీరులకు నివాళులర్పించారు.

4. సింగపూర్ లోని పెంచెస్టర్ అరీనాలో నిన్న జరిగిన Asia-Oceania IC Rod Laver Junior Challenge టెన్నిస్ రెండవ లీగ్ మ్యాచ్ లో భారత్ 4-2 తేడాతో జపాన్ ను ఓడించింది.

## LS SINE DIE

లోక్ సభ నిరవధికంగా వాయిదా పడింది. ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు నినాదాలు చేయడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. పార్లమెంట్ ఆవరణలో నిరసనలు చేపట్టకూడదన్న ఆదేశాలను ఎంపిలు పాటించాలని స్పీకర్ ఓం బిర్లా కోరారు. ఈ గందరగోళం మధ్య ఒకే దేశం - ఒకే ఎన్నికకు సంబంధించిన రెండు బిల్లులను పార్లమెంట్ సంయుక్త సంఘానికి సమర్పించారు. అనంతరం సభ వాయిదా పడింది. ఇదిలా ఉండగా

రాజ్యసభలో ఇదే పరిస్థితి నెలకొగడంతో రాజ్యసభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు అధికార, ప్రతిపక్ష సభ్యులు వాగ్వివాదాలు చేస్తూ, నినాదాలు చేశారు. పార్లమెంట్ సభ్యులు ప్రజల నమ్మకాన్ని, ఆశలను గౌరవించాలని ఛైర్మన్ జగదీప్ ధన్కడ్ కోరారు.

**NSD**

## PARLIAMENT - PROTEST

నిన్న జరిగిన నిరసన సందర్భంగా ఇద్దరు బిజెపి ఎంపిలు గాయపడిన సంఘటన నేపథ్యంలో ఈరోజు ఎన్డీఏ ఎంపిలు పార్లమెంట్ భవన సముదాయంలో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అగౌరపరిచిందని ఎంపిలు ఆరోపించారు. కాగా, ఈ నిరసనలో బిజెపి ఎంపిలు అనురాగ్ సింగ్ ఠాకూర్, రాధామెహన్ సింగ్, అనిల్ బలుని, తదితరులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా బిఆర్ అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పార్లమెంట్ సభలో  ప్రతిపక్ష పార్టీ ఎంపిలు నిరసన చేపట్టారు. ఈ నిరసనలో రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధి, ఇతర ఇండి కూటమి ఎంపిలు పాల్గొన్నారు.

**NSD**

## LS - ONE NATION ONE ELECTION

ఒకే దేశం – ఒకే ఎన్నికకు సంబంధించిన రెండు బిల్లులను సంయుక్త పార్లమెంట్ సంఘానికి నివేదించారు. లోక్ సభ నుండి 27 మంది సభ్యులు, రాజ్యసభ నుండి 12 మంది సభ్యులు కమిటీలో ఉన్నారు. ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు 2024, కేంద్ర పాలిత ప్రాంత చట్టాలు సవరణ బిల్లు 2024 ను సంయుక్త పార్లమెంట్ సంఘానికి పంపించాలన్న తీర్మానాన్ని ప్రతిపాదించారు. కాగా, వచ్చే పార్లమెంట్ సమావేశాల చివరి వారంలో మొదటి రోజున కమిటీ తమ నివేదికను సభకు సమర్పించనుంది. ఈ కమిటీలో లోక్ సభ సభ్యుల నుండి బిజెపి నాయకులు పిపి చౌదరి, అనురాగ్ సింగ్ ఠాకూర్, పరుషోత్తం భాయ్ రూపాల, కాంగ్రెస్

నాయకులు ప్రియాంక గాంధి, మనీష్ తివారి, టిఎంసి కి చెందిన కళ్యాన్ బెనర్జీ, ఎన్సీపి ఎస్పీకి చెందిన సుప్రియా సూలే ఉన్నారు.

**NSD**

## CDM-PRESIDENT'S COLOURS

రాష్ట్రపతి ద్రౌపది ముర్మ సికింద్రాబాద్‌లోని ప్రతిష్టాత్మక కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ (CDM)కి ఒక ఉత్సవ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కలర్స్ ను ప్రదానం చేశారు. ప్రెసిడెన్షియల్ కలర్స్ ఏదైనా ఒక సంస్థ వృత్తిపరమైన నైపుణ్యానికి నిదర్శనం. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రపతి - భారత స్వావలంబన , రక్షణ రంగంలో వ్యూహాత్మక భాగస్వామ్యం తో దేశ సరిహద్దులను రక్షించడమే కాకుండా వ్యూహాత్మక విధానాలను బలోపేతం చేస్తాయ ని అన్నారు. మేక్ ఇన్ ఇండియా, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, డెవలప్‌మెంట్ డిఫెన్స్ ఇండస్ట్రీ కారిడార్‌ల వంటి కార్యక్రమాలు మన రక్షణ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి భారతీయ , విదేశీ పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నప్పటికీ , రక్షణ రంగం - స్వదేశీ సామర్థ్యాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని రాష్ట్రపతి అన్నారు. అలాగే దేశంలో స్వదేశీ పరిజ్ఞానంతో సాంకేతికంగా అధునాతన పరికరాలను తయారు చేయడం ద్వారా సరికొత్త దశను ప్రారంభించే సమయం ఆసన్నమైందని అన్నారు. స్వావలంబన సాధించడానికి , ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను సాకారం చేసుకోవడానికి సాయుధ దళాలు - సేవలను అందించాలని రాష్ట్రపతి కోరారు. ఈ సందర్భంగా సిడిఎం ప్రత్యేక పోస్టల్ కవర్‌ను రాష్ట్రపతి ఆవిష్కరించారు.

**MSL**

## VP-CHANDIGARH

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ రేపు చండీఘడ్ లో ఒక రోజు పర్యటన జరుపుతారు. ఈ పర్యటనలో ధన్కడ్ చండీఘడ్ లోని పంజాబ్ విశ్వ విద్యాలయం 5వ గ్లోబల్ అల్యూమిని సమావేశాన్ని ప్రారంభిస్తారు. కాగా, ఈ విశ్వ విద్యాలయానికి ఉప రాష్ట్రపతి వైస్ ఛాన్సులర్ గా కూడా సేవలందిస్తున్నారు.

**NSD**

## FOREIGN SECY MAURITIUS

మన దేశ విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు మారిషష్ లో అధికారిక పర్యటన చేపట్టనున్నారు. కాగా, మారిషష్ లో ప్రధానమంత్రి నవీన్ చంద్ర రామ్ గులామ్ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఏర్పడిన అనంతరం భారత్, మారిషష్ ల మధ్య మొదటి ఉన్నత స్థాయి ద్వైపాక్షిక సమావేశం ఈ పర్యటలో భాగంగా జరగనుంది. ఇరు దేశాల మధ్య ఉన్న నిరంతర ఉన్నత స్థాయి సంబంధాలను కొనసాగించేందుకు, "విజన్ సాగర్" అనే భారత్ లక్ష్యానికి మారిషష్ కు ఇచ్చే ప్రాధాన్యతను ప్రతిబింబించేందుకు, ఆఫ్రికా ఫార్వడ్ విధానం, భౌగోళిక దక్షిణానికి భారత్ నిబద్దతకు ఈ పర్యటన దోహదపడుతుంది. కాగా, భారత్, మారిషష్ దేశాల మధ్య చారిత్రక, సంస్కృతి, సంప్రదాయ సంబంధాలు, వివిధ రంగాల్లో సహకారం చిరకాలంగా కొనసాగుతుంది. మారిషష్ తో భారత్ ద్వైపాక్షిక సంబంధాలు మరింత పటిష్టం చేసేందుకు ఈ పర్యటన తోడ్పడుతుంది.

**NSD**

## JAIPUR-ROAD ACCIDENT

రాజస్థాన్ జైపూర్ లోని బన్ క్రోతా ప్రాంతంలో ఈ ఉదయం జైపూర్ – అజ్మీర్ జాతీయ రహదారిపై రసాయనాలతో నిండి వున్న ఒక ట్రక్కు ఇతర వాహనాలను ఢీ కొట్టడంతో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మరణించగా, 35 మంది గాయపడ్డారు. ఈ ఘటనలో అనేక ట్రక్కులు, ఇతర వాహనాలు దగ్ధమైనట్టు జైపూర్ కలెక్టర్ జితేంద్ర సోని తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం SMS ఆసుపత్రికి తరలించారు. పలువురు పరిస్థితి విషమంగా ఉంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, ఆరోగ్య శాఖ మంత్రి గజేంద్ర సింగ్ కిన్స్వర్ SMS ఆసుపత్రికి చేరుకుని ఈ ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు.

**NSD**

## AMIT SHAH-SSB

ఈరోజు సశస్త్ర సీమా బల్ - SSB వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా SSB దళ అమరవీరులకు నివాళులర్పించారు. కాగా, నేపాల్, భూటాన్

సరిహద్దులను రక్షించే బాధ్యత ఈ సశస్త్ర సీమా బల్ ది. SSB వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సిబ్బంది, వారి కుటుంబాలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. భారత SSB దళం వారి త్యాగాలతో శౌర్యంతో జాతీయ భద్రతకు, ప్రజా సేవకు ఎనలేని సేవలందించారని సామాజిక మాధ్యమ పోస్ట్ లో షా పేర్కొన్నారు. సరిహద్దు భద్రత, సరిహద్దు ప్రాంతాల్లో నేరాలను, అక్రమ చొరబాట్లను నిరోదించేందుకు అంకితమైన SSB సైనికుల కృషి, ధైర్య సాహసాలు అభినందనీయమని అమిత్ షా అన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను, దేశ భద్రతను ఏక కాలంలో వేగవంతం చేయడంలో SSB దళ వీర సైనికులు నిరంతరం సహకారం అందిస్తున్నారని హోం మంత్రి ఉద్ఘాటించారు.

**NSD**

## SITHARAMAN-PRE BUDGET CONSULTATIONS

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు జైసల్మేర్ లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులతో ప్రీ బడ్జెట్ సంప్రదింపులు జరపనున్నారు. కాగా, వచ్చే ఏడాది కేంద్ర బడ్జెట్ ను సమర్పించే నేపథ్యంలో ఈ సంప్రదింపులు జరపనున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ను వచ్చే ఏడాది ఫిబ్రవరి 1న పార్లమెంట్ లో సమర్పించాలని భావిస్తున్నారు. ఆర్థిక మంత్రి సీతారామన్ వరుసగా ఎనిమిదవ సారి వచ్చే ఏడాది బడ్జెట్ సమర్పణ విశేషంగా నిలవనుంది. ప్రభుత్వ అధికారి తెలిపిన ప్రకారం ఈ చర్చల్లో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఆవిష్కరణ, పెట్టుబడి, ఉపాధి కల్పనను ప్రోత్సహించేందుకు పథకాల రూప కల్పనపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగు పరిచేందుకు స్థిరమైన వృద్ధిని ప్రోత్సహించేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చించేందుకు ఈ సమావేశం వేదిక కానుంది. ఇటీవల రాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఈ ఏడాది బడ్జెట్ సంప్రదింపులు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. కాగా, రేపు రాజస్థాన్ లోని జైసల్మేర్ లో జరిగే జీఎస్టీ కౌన్సిల్ 55వ సమావేశానికి సీతారామన్ అధ్యక్షత వహిస్తారు. రాష్ట్రంలో రెండు ఉన్నత స్థాయి సమావేశాలు జరగనున్న నేపథ్యంలో పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు.

**NSD**

## TENNIS - IC ROD LAVER JUNIOR CHALLENGE

టెన్నిస్ లో సింగపూర్ లో పెంచెస్టర్ అరీనాలో నిన్న జరిగిన Asia-Oceania IC Rod Laver Junior Challenge లో రెండవ లీగ్ మ్యాచ్ లో భారత్ 4-2 తేడాతో జపాన్ ను ఓడించింది. ఈ విజయంతో వచ్చే ఏడాది స్పెయిన్ లో జరిగే ప్రపంచ స్థాయి ఛాలెంజ్ కు భారత్ అర్హత సాధించింది. కాగా, Aradhya Kshitij, Sohini Mohanty, Samarth Sahita, and Rishitha Basireddy ద్వారా భారత్ నాలుగు సింగిల్ మ్యాచ్ లలో గెలుపొందింది. అంతకుముందు భారత్ మొదటి లీగ్ మ్యాచ్ లో సింగపూర్ ను ఓడించింది. కాగా, గత ఏడాది భారత్ వరల్డ్ వైడ్ ఛాలెంజ్ లో విజయం సాధించి అమెరికాలో ప్రముఖ టెన్నిస్ ఆటగాడు రాడ్ లావెర్ నుండి ట్రోఫీని అందుకుంది.

**NSD**

## TRAINS-DELAYED

దేశంలో ఉత్తర ప్రాంతంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో అనేక రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. భారతీయ రైల్వే తెలిపిన ప్రకారం ఢిల్లీకి వెళ్లవలసిన 14 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇందులో కఫియత్ ఎక్స్ ప్రెస్, సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్, గోండ్వానా ఎక్స్ ప్రెస్, తెలంగాణ ఎక్స్ ప్రెస్, శివగంగా ఎక్స్ ప్రెస్, పద్మావతి ఎక్స్ ప్రెస్ రైళ్లు ఉన్నాయి. స్టేషన్ రైళ్లను ఎక్కేందుకు వచ్చే ప్రయాణికులు ముందుగా రైళ్ల తాజా స్టేటస్ ను గమనించాలని అధికారులు సూచించారు.

**NSD**

**HR::MK DPP-I 20.12.2024**

## LS SINE DIE

The Lok Sabha was today adjourned sine die. When the House met this morning, opposition members started sloganeerings over Union Home Minister Amit Shah's statement on Dr B R Ambedkar. Amid ruckus, Speaker Om Birla urged the MPs to strictly follow the rules and desist from protesting at any gate of Parliament. He also warned them of action in case of any deviation. He added that maintaining dignity of Parliament is a collective responsibility of all members. Amid din, two bills related to One Nation One Election were referred to the Joint Committee of Parliament.

Later, he adjourned the House sine die. Meanwhile, the Rajya Sabha has been adjourned till 12 noon following uproar in the House. As soon as the Upper House assembled for the day, the House witnessed uproarious scenes following slogans and counter slogans between treasury and opposition benches. Chairman Jagdeep Dhankhar urged Parliamentarians to honour public trust and expectations. He also called for accountability and introspection among members. Mr Dhankhar expressed concern over the state of parliamentary proceedings, saying the disruptions mock public trust and expectations. He added that where reasoned dialogue should prevail, the House witnesses only chaos. The Chairman urged every Parliamentarian, regardless of party, to examine their conscience.

**<><>PARLIAMENT TEAM/MAIL/1147/HRS**

**HR::MK DPP-I 20.12.2024**

**PARLIAMENT - PROTEST**

NDA MPs today held protest in Parliament House Complex over yesterday's incident in which two BJP leaders were injured. The MPs alleged that the Congress party has disrespected Dr B R Ambedkar. BJP leaders Anurag Singh Thakur, Radhamohan Singh, Anil Baluni and others were present during the protest. Opposition party MPs also held protest in Parliament House over Union Home Minister Amit Shah's alleged remarks on Dr. B R Ambedkar. During the protest, the Leader of Opposition in Rajya Sabha Mallikarjun Kharge, Congress MP Priyanka Gandhi Vadra and other INDIA Alliance MPs' were present.

**<><>PARLIAMENT TEAM/MAIL/1141/HRS**

**HR::MK DPP-I 20.12.2024**

**LS - ONE NATION ONE ELECTION**

The two bills related to One Nation One Election have been referred to Joint Committee of Parliament. The committee has 27 Members from Lok Sabha and 12 Members from the Rajya Sabha. When the house met this morning amid di,n Law Minister Arjun Ram Meghwal moved a motion to send the Constitution (One Hundred and Twenty-Ninth Amendment) Bill, 2024 and the Union Territories Laws (Amendment) 2024 to Joint Committee of Parliament. The Committee will submit its report to the House by the first day of the last week of the next Parliament session. The panel consist of BJP leaders PP Chaudhary, Anurag Singh Thakur, and Parshottambhai Rupala, Congress leaders Priyanka Gandhi and Manish

Tewari, TMC's Kalyan Bannerjee, NCP (SP)'s Supriya Sule among others from Lok Sabha as members.

**<><>PARLIAMENT TEAM/MAIL/1127/HRS**

**CDM - PRESIDENT’S COLOURS**

President Droupadi Murmu has awarded the President’s Colours to the prestigious College of Defence Management (CDM) in Secunderabad at a ceremonial event. The presidential colours is testament of the professional excellence of any institute. Speaking on the occasion, the President India's self reliance and strategic partnerships in defence sector will not only protect the country's boarders but also strengthening its strategic global partnerships. the President further said the government has taken several measures to enhance indigenous capabilities of defence industry though initiatives like Make in India, Ease of Doing Business and development defence industry corridors yo encourage Indian and foreign investors to invest in our defence sector. the President further said focus on indigenization, many defence products have been identified for domestic manufacturing and will not be imported. President Murmu said the time is now ripe for launching a new phase of self-reliance by manufacturing technologically advanced equipment within India. the Preisdent asked the armed services to contribute towards achieving self-reliance and realizing the vision of Atmanirbhar Bharat. The President has unveiled a special postal cover of CDM on the occasion. Governor Jishnu Dev Varma unveiled a book called Pearls of Ancient Indian Wisdom and handed over the first copy to the President.

---- MSL

**HR DP-I 20-12-2024**

**VP-CHANDIGARH**

Vice-President Jagdeep Dhankhar will be on a one-day tour to Chandigarh tomorrow. During the visit, Mr. Dhankhar will inaugurate the 5th Global Alumni Meet of Panjab University in Chandigarh. The Vice-President is also the vice-chancellor of the university.

**<><><>PRIYA/1114HRS**

**HR DP-I 20-12-2024**

**AMIT SHAH-SSB**

On the foundation day of Sashastra Seema Bal (SSB), Union Home Minister Amit Shah today paid tribute to all the immortal martyrs of the Force. The Minister also extended best wishes to all the personnel and their families. In a social media post, Mr. Shah said SSB India has made national security and public service paramount through his sacrifice and valour. He added that the efforts of the brave SSB soldiers, dedicated to border security and surveillance to prevent crimes and illegal infiltration in the border areas, have been commendable. The Home Minister asserted that the brave soldiers of the Force are continuously contributing to nation-building by simultaneously accelerating development work in the border areas and the country's security.

**<><><>PRIYA/1039HRS**

**SHUKLA::HK MP-I 20.12.2024**
**SITHARAMAN-PRE BUDGET CONSULTATIONS**

Union Finance Minister Nirmala Sitharaman will hold pre-budget consultations with finance ministers of various states in Jaisalmer today, ahead of the presentation of Union Budget. The Union Budget for the fiscal year 2025-26 is expected to be presented in Parliament on February 1, 2025. This will mark Finance Minister Sitharaman's eighth consecutive Budget presentation. According to a government official, states will have a key role in the discussions, advocating for policies that promote innovation, investment, and job creation. The meeting will be a platform to discuss necessary measures to improve economic stability and encourage sustainable growth. The official also highlighted the significance of this year's Budget consultations, especially in light of recent state election results. Tomorrow, Ms Sitharaman will chair the 55th meeting of GST Council in Jaisalmer, Rajasthan. We spoke to Jaisalmaer SP, Sudhir Choudhary about security arrangements for the two high profile meetings in the city:

JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/0738

**HR DP-II 20.12.2024**

**INDIA-US DEFENCE TIES**

The Pentagon, has said, defence relationship between India and the United States is accelerating and advancing in terrific and exciting ways including defence industrial base cooperation as well as operational

cooperation across the services. The remarks of the headquarters of the US Department of Defense comes amid the transition from the Joe Biden administration to President-elect Donald Trump led administration. Talking to reporters in Washington DC, Assistant Secretary of Defence for Indo-Pacific Security Affairs, Ely Ratner said, the India-US defence ties are a continuing growth area. India has been accorded the status of the Major Defence Partnership by the United States. Biden administration officials have described the defence ties as one of the key pillars of this relationship. The two countries concluded the Security of Supply Arrangement this year, enhancing the mutual supply of defence goods and services.

<><><> **SWATI/NET/1043**

**SHUKLA MP-I 20.12.2024**

**TRAINS-DELAYED**

The movement of several trains has been affected as fog has engulfed the northern region of the country, causing low visibility. According to Indian Railways, as many as 14 Delhi-bound trains are running late. These include the Kaifiyat Express, Sampark Kranti Express, Gondwana Express, Telangana Express, Shiv Ganga Express, and Padmavat Express. Passengers have been advised to check the latest status of the trains before arriving at the station to board them.

**PALLAVI/0740**

**SHUKLA:MAHESH DP-I 20.12.2024**

**JAIPUR-ROAD ACCIDENT**

In Rajasthan, four people were killed and 35 injured in a major fire incident on the Jaipur-Ajmer national highway in Bhankrota area of Jaipur this morning after a truck loaded with a chemical collided with some other vehicles. Jaipur Collector Jitendra Soni said that many trucks and other vehicles were gutted in the fire. The injured have been admitted to SMS Hospital. The condition of many of them is critical. Chief Minister Bhajan Lal Sharma reached SMS Hospital and took stock the people injured in the accident. Health Minister Gajendra Singh Khinvsar is also present in the hospital.

**Jitendra Dwivedi/Jaipur/MAIL/0940**

**SHUKLA MP-I 20.12.2024**

**FOREIGN SECY MAURITIUS**

Foreign Secretary Vikram Misri will be on a three day official visit to Mauritius beginning today. The visit marks the first high-level bilateral engagement between India and Mauritius after the formation of the new government in Mauritius led by Prime Minister Navinchandra Ramgoolam. The visit is a continuation of the regular high level exchanges between the two countries and reflects the priority India attaches to its relation with Mauritius under its Vision SAGAR, Africa Forward policy and commitment to Global South. India and Mauritius share age-old ties rooted in shared history, culture and tradition and encompasses cooperation across several sectors. The visit will be an opportunity to further advance India's bilateral ties with Mauritius.

**CB/Suparna/0442**

**SHUKLA MP-II 20.12.2024**

**TENNIS - IC ROD LAVER JUNIOR CHALLENGE**

In Tennis, the Indian team defeated Japan 4-2 in their second league match of the Asia-Oceania IC Rod Laver Junior Challenge at the Winchester Arena in Singapore yesterday, securing qualification for the worldwide challenge to be hosted by Spain next year. India won all four singles matches through Aradhya Kshitij, Sohini Mohanty, Samarth Sahita, and Rishitha Basireddy, ensuring their spot in the competition. On the other hand, Japan managed to win both the boys' and girls' doubles matches. Earlier, India had defeated Singapore in their first league match. India had previously won the worldwide challenge last year, receiving the trophy from tennis legend Rod Laver in the USA. Each year, regional events are held on five continents, and the winners from these events advance to the Worldwide Finals, which include the host country.

**<><><>MANIK/NET/0813 HRS**